మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# రుణమాఫీపై అపోహలొద్దు..

**అధికారులు రైతుల సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**



రుణమాఫీపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీపై రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీపై రైతులకు ఎలాంటి అపోహాలు వద్దని 100 శాతం రుణమాఫీ అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో రైతు వేదికను సందర్శించి ఏఈఓతో రుణమాఫీపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన లేదని, గ్రామంలో లబ్దిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి రుణమాఫీ కానీ వారి జాబితాను అందించాలని చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వెంటనే వాటిని సరిచేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. రాజకీయ లబ్దికోసమే విపక్షాలు రైతు రుణమాఫీపై విమర్శలు చేస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను ప్రణాళిక బద్దంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

### దొంగపట్టాలు ఎవరిచ్చారో

# విచారణ చేయండి

**పేదలకు నోటీసులు ఇవ్వరా : మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్**



బాధితులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 30 ప్రభాతవార్త :** ధనికులకు నోటీసులు ఇచ్చి ఇండ్లు కూల గొట్టేందుకు సమయం ఇస్తున్న పాలకులు పేదల విషయంలో అలా ఎందుకు చేయడం లేదని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం క్రిస్టియన్ పల్లిలో పర్యటించి 523 సర్వే నంబర్ బాధితులతో మాట్లాడారు. పోలీస్‌లను పెట్టి బలవంతంగా ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియకుండా కూల్చివేత జరగదని, పేదలు ఉన్నారు ఆపాలని ఆలోచన కూడా చేయలేదని దుయ్యబట్టారు. దొంగ పట్టాలు ఎవరు యిచ్చారో విచారణ చేయండి వాళ్లపై కేసులు నమోదు చేయండి. అంతేకానీ పేదలకు అన్యాయం చేయవద్దని కోరారు. పేదలకు మళ్లీ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించకుంటే బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తాం ఇండ్లు కట్టి ఇస్తామని స్పష్టం చేశారు. తాము ఎప్పుడు పేదల కడుపు కొట్టలేదని ఇండ్లు కాల్చలేదన్నారు. బాధితులకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, ముడా అధ్యక్షులు గంజి వెంకన్న, సీనియర్ నాయకులు గణేష్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, పాలసత్తి, ఇమ్రాన్, నవకాంత్, చిట్యాల సుధాకర్ ఉన్నారు.

### కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల

# పనులను పూర్తి చేయాలి

**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాలు**



నూతన భవనం పనులు పరిశీలించిన కలెక్టర్

**గద్వాల, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్‌అధికారులకు ఆదేశించారు. శుక్రవారం గద్వాల జిల్లా పరిధి లోని కేటిదొడ్డి మండలంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా తరగతిగదులు, డార్మేటరీలు, డైనింగ్‌హాల్, తదితరప్రాంతాలను తిరిగి పరిశీలించారు. పెండింగులో ఉన్న పనులను ముఖ్యంగా నీటి సరఫరా విద్యుత్ తదితర పనులను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వాష్‌రూమ్‌లు వాటిసదుపాయాలు, ట్యాప్ కనెక్షన్లు ఎలా ఉన్నాయనే అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ప్రస్తుతం కేజీబీవీబీ పాఠశాల మార్లబీడులో కొనసాగుతుందని కలెక్టర్ కు పాఠశాల సిబ్బంది తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో రకరకాల పూలమొక్కలు నాటాలన్నారు. ఫ్లోరింగ్ మొత్తం గ్రీసరీ తరగతి గదిలో వెంటిలేషన్ సరిగా ఉండేలా చూడాలని సూచించారు. అనంతరం సబ్‌సెంటర్ ను పరిశీలించి పెండింగు పనులను పూర్తి అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ స్థలం ఎన్ని ఎకరాలు ఉంది. బడ్జెట్ ఎంత వచ్చిందని,నిర్మాణానికి ఎంత సమయం పడుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సి నిర్మాణానికి టెండర్లను త్వరితగతిన ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌నర్సింగారావు, డిఎంహెచ్‌ఓ సిద్దప్ప, స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, మిషన్ భగీరథ ఈఈశ్రీధర్ రెడ్డి,జిల్లా కోఆర్డినేటర్ ఫర్జానా బేగం, డిప్యూటితాసిల్దార్ సాంబశంకర్, సర్వేయర్, పెన్నయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డులను పరిశుభ్రంగా ఉంచాలి

- దవాఖానకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి
- జడ్చర్ల ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి ఆదేశించారు. శుక్రవారం ఆమె జడ్చర్ల ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె ఓపి విభాగాన్ని సందర్శించి శుక్రవారం ఎంతమంది చికిత్స కోసం వచ్చారని ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రకళను అడిగి తెలుసుకున్నా రు. కాగా శుక్రవారం 510 మంది అవుట్ పేషంట్లు ఆసుపత్రికి వచ్చారని సూపరింటెండెంట్ తెలు పగా, కొంతమంది రోగులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడి నుంచి వచ్చారని? ఏమైందని అడిగి తెలుసుకున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారితో మాట్లాడుతూ ఎప్పటినుండి జ్వరం వస్తున్నదని? ఇప్పుడు ఎలా ఉందని? అడిగారు. ఏ గ్రామాల నుంచి, ప్రాంతాల నుండి జ్వరాల కేసులు ఎక్కువగా వస్తున్నాయని, ఎలాంటి వయస్సు వారికి జ్వరాలు వస్తున్నాయని? డాక్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఓపితో పాటు, మహిళ, పురుషులు వార్డులు, క్యాజువాలిటీ, చిన్నపిల్లల విభాగం, డయాలసిస్ విభాగాలను పరిశీలించి ఆయా వార్డులలో రోగులతో మాట్లాడారు. డయాలసిస్ విభాగంలో బోర్ నీళ్లు సరిగా రావడం లేదని, మిషన్ భగిరథ నీరు కావాలని కోరగా, తక్షణమే మిషన్ భగిరథ తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆసుపత్రిలోని వార్డులతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, శానిటరీ సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంతమంది పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారని? ఎన్ని షిఫ్టులు పని చేస్తున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆర్ఎంఓ హరినాథ్, డా. అసదుల్లా ఉన్నారు.

### మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ

# చైర్‌పర్సన్‌గా బెక్కరి అనితారెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు30 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బెక్కరి అనితారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బెక్కరి అనిత కాంగ్రెస్ సీనియర్ నాయకురాలిగా కొనసాగుతున్నారు. గతంలో శక్తి ప్రాజెక్టు రాష్ట్ర కోఆర్డినేటర్‌గా, డీసీసీ స్పోక్స్ పర్సన్‌గా, 2023లో నాగర్‌ర్నూల్ అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా, 2024లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా వివిధ స్థాయిల్లో ఆమె పని చేశారు. ఆమె తండ్రి ఎస్ జగదీశ్వర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్సీ, మామ బి బాలకిష్టారెడ్డి, మాజీ చైర్మన్ మున్సిపాలిటీ, భర్త బి మధుసూదన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా ఉన్నారు.

# 'బెల్ట్' తీయలే..





- ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు
- పని చేయని రూ.10వేల నజరానా ఆఫర్
- బెల్టు షాపుల్లో ఏరులై పారుతున్న మద్యం
- గ్రామాల్లో ఎనీ టైం మందు
- జోరుగా బెల్టు షాపులకు మద్యం విక్రయాలు



**బాలానగర్ మండలంలో జోరుగా..**

నియోజకవర్గంలోని బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాలలోని బెల్టు షాపులలో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని వైన్ షాపుల్లో హోల్‌సేల్‌గా, బెల్టు షాపులకు మద్యం విక్రయిస్తున్నారు. ఒక్క మద్యం బాటిల్ పై బ్రాండ్‌ను బట్టి రూ.5 నుంచి రూ.10 వరకు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. బాలానగర్ మండలానికి నాలుగు వైన్‌షాపులు ఉండగా, అందరూ సిండికేట్‌గా ఏర్పడి రెండు వైన్ షాపులలో రిటైల్‌గా, రెండు వైన్‌షాపులలో హోల్‌సేల్‌గా మద్యం విక్రయిస్తున్నారు. రెండు వైన్‌షాపులు గ్రామాల్లోని బెల్టు షాపులకు హోల్‌సేల్‌గా మద్యం విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇటు ఎక్సైజ్ అధికారులు, అటు ప్రజాప్రతినిధులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం.

బాలానగర్,ఆగస్టు 30 ప్రభాతవార్త : గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారు. కిరాణా షాపులు, టీ దుకాణాలు, హోటళ్లలో జోరుగా విక్రయాలు జరుపుతున్నారు. దీంతో గ్రామంలో మద్యం ఏరులై పారుతుంది. ఎనీ టైం మద్యం లభించడంతో తాగుడుకు అలవాటు పడిన వారు ముఖ్యంగా యువత తమ జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులకు అధికారుల అండదండలు, వైన్ షాపుల నిర్వాహకుల సహకారం కావాల్సినంత ఉండడంతో యథేచ్ఛగా విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. అధిక ధరలకు అమ్ముతూ మా ఇష్టం అడగడానికి మీరెవరు అంటూ ఉల్టా దబాయిస్తున్నారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి గతంలో ఎన్నికల ముందు మహిళల కోసం గ్రామీణ ప్రాంతాలలో బెల్టు షాపులు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఒకడుగు ముందుకేసి గ్రామాల్లో మద్యం విక్రయిస్తే, బెల్టు షాపులు నిర్వహిస్తే తనకు సమాచారం ఇవ్వాలని, అలా బెల్ట్ షాపుల సమాచారం ఇచ్చిన వారికి రూ.10వేల నజరానా ఇస్తానని కూడా ప్రకటించారు. కొంతవరకు ఎమ్మెల్యేకు సమాచారం అందించిన వారికి నజరానా ఇచ్చినా తదనతరం షరా మామూలే అయ్యింది. అయితే గ్రామాల్లో ఒటికికి మించి పదుల సంఖ్యలో బెల్ట్ షాపులను నిర్వహిస్తుండడంతో మద్యం దందా మూడు క్వార్టర్లు, ఆరు బీర్లు అన్న రీతిలో సాగుతున్నది. తండా, గ్రామాల్లో సైతం ఎనీ టైం మద్యం లభిస్తుండడంతో ప్రజలు ఆర్థికపరంగా, ఆరోగ్యపరంగా బలహీనులవుతున్నారు.

# బహిరంగ ప్లాట్లు అన్నింటిని శుభ్రం చేయాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం
- ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



ఓటరు లిస్టును పరిశీలిస్తున్న కలెక్టర్

**రాజాపూర్,ఆగస్టు 30 ప్రభాతవార్త :** వర్షాకాలంలో ప్రబలే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు బహిరంగ ప్లాట్లు అన్నింటిని శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఈ మేరకు పారిశుద్ధ్యంలో భాగంగా వెంటనే బహిరంగ ప్లాట్లను శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ఇందులో భాగంగా బహిరంగ ప్లాట్ల యజమానులకు నోటీసులు జారీ చేసి తక్షణమే వాటిని శుభ్రం చేయించాలని ఆదేశించారు. రాజాపూర్ ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయాలను, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపిడిఓ కార్యాలయం తనిఖీ సందర్భంగా శానిటేషన్‌లో భాగంగా మండలంలో బహిరంగ ప్లాట్లలో గడ్డి పెరిగి చెత్త, చెదారంతో నిండిపోయి దోమలు పెరిగి వ్యాధులు వచ్చేందుకు కారణమవుతున్నాయని, తక్షణమే సంబంధిత ప్లాట్ యజమానులకు నోటీసులు జారీ చేసి వారిద్వారా బహిరంగ ప్లాట్లన్నింటిని శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఓటరు జాబితా మెర్జింగ్‌ను పరిశీలించారు. అంతేకాక మ్యాపింగ్ సైతం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వారు నిర్వర్తిస్తున్న విధులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు ఉన్నట్లయితే గుర్తించి వాటిని సంరక్షించాలని, భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాలకు ఈ స్థలాలు ఉపయోగపడేలా చూడాలని, ఓటరు జాబితాకు సంబంధించి ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఔట్ పేషంట్ల సంఖ్యను పిహెచ్‌సి డా. మధుసూదన్‌ను అడిగి తెలుసుకున్నారు. కాగా శుక్రవారం 100కు పైగా ఔట్ పేషంట్లు వచ్చారని డాక్టర్ తెలిపారు. ఈ నెలలో ప్రసవాలు, జ్వరాలు, డెంగ్యూ తదితర వివరాలను అడిగారు. ఈ నెలలో పిహెచ్‌సిలో ఒక ప్రసవం జరిగిందని, 2 డెంగ్యూ కేసులు రాగా వారికి చికిత్స అందించామని పూర్తిగా కోలుకున్నారని ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు. ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం నిర్వహణ, వైద్య సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్‌తో పాటు తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపిడిఓ మస్చేంద్ర తదితర అధికారులు ఉన్నారు.

# అద్దెకి వనపర్తి బీ.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్..!




వనపర్తి బీఎస్ఎన్ఎల్ కార్యాలయం

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 30 ప్రభాతవార్త :** బీఎస్ఎన్ఎల్ భవనం ని అద్దెకిచ్చేందుకు కేంద్ర సిద్ధమైంది. వనపర్తి జిల్లాలో కూడా ఇచ్చేందుకు టెండర్లు నిర్వహించింది. వనపర్తి లో ఉండే భవనాన్ని అద్దెకు ఇవ్వబడునని టు లెట్ బోర్డులు తరలించారు. ప్రభుత్వ భూములను అమ్మేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించేందుకు కేంద్ర సిద్ధమైన విషయం తెలిసిందే. బ్యాకింగ్ లాంటి ప్రభుత్వ సంస్థలను సగం ప్రైవేటు పరం చేసింది కూడా ఎల్ఐసీ, రైల్వే, విద్యుత్, పెట్రోలియం, బొగ్గు, ఇతర ఖనిజాలు, రవాణా లాంటి కీలక రంగాలను ప్రైవేటీకరణకు కేంద్రం పూనుకుంది. తాజాగా నష్టాల్లో కూరుకుపోయిన బీఎస్ఎన్ఎల్ టెలికామ్ శాఖ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు బీఎస్ఎన్ఎల్ సంస్థలను సైతం ప్రైవేటీకరించేందుకు రంగం సిద్ధమైంది. కేంద్ర పరిధిలోని ఆ శాఖ సొంత బిల్డింగులలో ఉన్న స్థలాల్లో కొంత భాగాన్ని అద్దెకు ఇచ్చేందుకు నిర్ణయించుకుంది. కిరాయికి ఇచ్చి లోటు బడ్జెట్ ను భర్తీ చేసుకునే పనిలో పడింది. ఇప్పటికే కార్యాలయ గేట్లకు టు లెట్ బోర్డులు తగిలించారు. త్వరలో బీఎస్ఎన్ఎల్ భూములను సైతం అమ్మకానికి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

**ఉద్యోగుల సైతం తొలగింపు**

వనపర్తి జిల్లాలో గతంలో 14 మంది ఉద్యోగస్తులు ఉండగా దానిని 8 మందికి కుదింపు చేశారు. నష్టాలు ఉన్న సంస్థను ఉద్యోగస్తులను వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటిస్తూ 1.4 రేట్లు ప్రకారంగా వారికి సర్వీస్ జీతభత్యం చెల్లించి వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు.

**త్వరలో బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరణ చెస్తాం : కార్తీక్ రెడ్డి వనపర్తి బీఎస్ఎన్ఎల్ ఎస్.డి.ఈ**



బీఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెస్తాం గతంలో 14, 4 జి స్పెక్ట్రాము అందుబాటులో ఉండే దానిని కేంద్ర ప్రభుత్వం నాలుగు కుదింపు చేశాయి. వాటిలో జియో, ఎయిర్టెల్, ఒడాఫోన్, బీఎస్ఎన్ఎల్, ఫోర్ జి సేవలను అందిస్తున్నాయి, త్వరలోనే బీఎస్ఎన్ఎల్ సేవలను ప్రతి గ్రామంలో వచ్చే విధంగా కొత్తగా టి.సి.ఎస్ స్థ దక్కించుకొని కొత్తగా దేశవ్యాప్తంగా విస్తరణ చేస్తుంది, దానికి అనుగుణంగా ఎఫ్ టి టి హెచ్ సంస్థకు సబ్ కాంట్రాక్టరు ఇస్తూ ఇంటర్నెట్, ల్యాండ్ లైన్ సౌకర్యం సేవలను సంస్థ ద్వారా ప్రజల్లోకి అందుబాటులోకి వచ్చే విధంగా చేస్తున్నాం ఇప్పుడు దాదాపుగా 55 ల్యాండ్ సేవలను వినియోగంలోకి ఉన్నాయి, గతంలో 20-21, సంవత్సరంలో 2800 ల్యాండ్ లైన్లు ఉండేవి 21-22 సంవత్సరంలో 4 జి సేవలు రావడంతో గతం మాదిరిగా సేవలను పెద్ద ఎత్తుగా వినియోగంలోకి తెస్తాం ఈ రెండు నెలల్లో 1600 లు కొత్త కనెక్షన్లు వచ్చాయి.

### దళారులను నమ్మి

# మోసపోయాం..

- మమ్మల్ని ఆదుకోండి... గూడు కల్పించండి..
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన 523సర్వే నెంబర్ బాధితులు
- అధైర్య పడొద్దు..అండగా నేనున్నా..
- శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యే హామీ



ఎమ్మెల్యే యెన్నంను కలిసిన సర్వే నెంబర్ 523 బాధితులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30, ప్రభాతవార్త :** తాము తెలిసో తెలియకో దళారులను నమ్మి మోసపోయామని, ఎలాంటి పట్టాలు లేకున్నా వారి మాటలు విని డబ్బులు చెల్లించి అనుమతులు లేకున్నా ప్రభుత్వ జాగాలో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టామని దీంతో అధికారులు రెండు రోజుల కిందట తమ ఇండ్లను కూల్చారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముందు బాధితులు వాపోయారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లోని సర్వే నెంబర్523 బాధితులు శుక్రవారం సాయంత్రం మహబూబ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ ఆవేదనను వ్యక్తపర్చారు. ఈ సందర్భంగా -మిగతా3లో..

# మైసమ్మతల్లీ దీవించమ్మా..

- బైలెల్లిన బంగారు మైసమ్మ బోనాలు
- భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్,బీఆర్ఎస్ యువనేత అభిమన్యురెడ్డి

జడ్చర్ల, ఆగస్టు 30, ప్రభాతవార్త: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం జడ్చర్ల పట్టణ ప్రజలు ఉదయం నుంచే అమ్మవారికి బోనం తయారు చేసి భక్తి శ్రద్ధలతో సమర్పించారు. విద్యుద్దీపాల వెలుగుల్లో ఆలయం జిగేల్‌మన్నది. బోనాల ఉత్సవాల సందర్భంగా పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, దొండ్లపల్లి ఎంపీటీసీ, బీఆర్ఎస్ యువనేత అభిమన్యురెడ్డి -మిగతా3లో..



మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్,రంజిత్‌బాబు,యాదయ్యను సన్మానిస్తున్న నిర్వాహకులు

## రాజీవ్ స్వగృహ ఎంజేపీ బాలికల గురుకులంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు

**భూత్పూర్, ఆగష్టు 30, ప్రభాతవార్త :** మహాత్మాజ్యోతిబా బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంధి, అధికారులు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్‌లో వచ్చే సామాన్య వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ విద్యార్థినులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ వ్యాధులకు తగిన మందులు ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంతో పాటు వ్యక్తి పరిశుభ్రత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రబ్ వివరించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి జబ్బుల బారిన పడకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. తాగునీటికి కాచి చల్లారిన తర్వాత సేవించాలని, కాళ్ల చేతులు ఎల్లప్పుడు వాష్ చేసుకుంటూ సానిటైజర్‌ను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అయూబ్‌ఖాన్, హెల్త్ అసిస్టెంట్ ప్రమోద్‌కుమార్, కృపావతి పాల్గొన్నారు.



బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్...**

**అమరచింత ఆగష్టు 30 ప్రభాతవార్త :** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర స్థా యి శిక్షణ తరగతులు ఈ నెల 31, 1,2 మూడు రోజులపాటు రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నంలో నిర్వహిస్తు న్నామని తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ శుక్రవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ పొందని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతులకు పెట్టుబడి సహాయం రైతు భరోసాను తక్షణమే రైతులకు ఇవ్వాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఈ సమావేశంలో చర్చిస్తామని రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు



## పట్టణ వర్తక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అమరచింత ఆగష్టు 30 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలో శ్రీ మార్కెండేయ దేవాల యంలో అమరచింత పట్టణ వర్తక సంఘం నూతన కమిటీ ని ప్రకటించారు. అమరచింత పట్టణ వర్తక సంఘం అధ్యక్షులు అల్లంపల్లి ఈశ్వరయ్య శెట్టి, వర్తక సంఘం అమరచింత పట్టణ అధ్యక్షులుగా తాటికొండ విజయ్ ,ఉపాధ్యక్షులు నరసింహులు గౌడ్, షంషీర్, వర్తక సంఘం పట్టణ కార్యదర్శిగా తోకాలి రమేష్, సహాయ కార్యదర్శి ఎండి సలాం, కోశాధికారి చిన్ని రమేష్, సలహాదారులు విజయ్, కలాం కుమ్మరి ,వెంకటయ్య, సత్యనారాయణ ,సభ్యులుగా జనార్దన్ శెట్టి, రాకేశ్ శెట్టి ,ఎస్ మాదన్న ,జాలి నరసింహులు, శంకర్ ,లింగం, తిమ్మారెడ్డి, వెంకటేష్ ,పాలపల్లి ఉషన్న, రాములు ,నూతన కమిటీని ఎన్నుకున్నారు.



అమరచింత పట్టణ వర్తక సంఘం నూతన కమిటీ ఎన్నిక

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**పెబ్బేరు ఆగష్టు 30 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డ్ అంబేద్కర్ నగర్ కు చెందిన గంధం బాలస్వామి అనారోగ్యంతో రాత్రి మృతిచెందగ ఈ విషయం స్థానిక నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా, మానవత దృక్పధంతో స్పందించిన ఎమ్మెల్యే మృతుని దహన సంస్కారాల నిమిత్తం 5000/- అందజేశారు. ఈ ఆర్థిక చేయూతను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మృతుని కుటుంబానికి అందజేశారు, జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, వార్డ్ ఇంఛార్జి వినయ్, కాంగ్రెస్ నాయకు లు గంధం పాండు, గాంధీకాలనీ పెద్దలు బుచ్చన్న, భారన్న, పెంటన్న, గోవిందు, రాముడు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు అమౌంట్ ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

## పరిసరాలు పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**అమరచింత ఆగష్టు 30 ప్రభాతవార్త :** పరిసరాలు పరిశుభ్రతతోనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఏడో వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. అధికారులు వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి ముందర డ్రమ్ములలో నిల్వ ఉన్న నీటిని పారదోలారు. అలాగే వార్డులలో రహదారులపై న్న గుంతలను మొర్రం మట్టిని వేసి శుభ్రం చేశారు. శిశు మందిర్ పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను అధికారుల తొలగించి హరితహారం మొక్కలను అధికారులు నాటారు. వర్షాకాలం సీజన్లో డెంగ్యూ , మలేరియా, టైఫాయిడ్, విశేషణాలు వ్యాపించే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు ప్రజలను కోరారు. దోమల నివారణమై సిబ్బంది పిచికారి తో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరల్ అజీజ్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేస్తున్న సిబ్బంది

## వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే

**వైద్యాధికారి డాక్టర్ శ్రీహరినాథ్ రెడ్డి**

**పెబ్బేరు ఆగష్టు 30 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 3వ వార్డ్ , 7వ వార్డ్ లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమము భాగంగా వారు మాట్లాడుతూ దోమలు పెరగకుండా ఫ్రైడే డ్రైడే గురించి పట్టణ ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రతి శుక్రవారం రోజు ఇంటి ముందర, ఇంటి పై కప్పున ఉన్న ప్లాస్టిక్ కంటైనర్స్, పగిలి పోయిన కుండలు, పూలకుండిలు, ఎయిర్ కూలర్లు, సిమెంట్ ట్యాంకులలో, పాత టైర్లు లో నీళ్లు నిలవకుండా చూసుకోవాలని వైద్య సిబ్బందికి పట్టణ ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ, సాయినాథ్, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, ఎంఎల్‌హెచ్‌పి చంద్ర శేఖర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా యోగేష్, కౌన్సిలర్ పార్వతి, ఏఎన్ఎం లావణ్య, మౌనిక, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, బ్రీడింగ్ చెక్కర్స్, అంగన్వాడి కార్యర్తలు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

# దోమలు వ్యాప్తి కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాలతో పాటు చుట్టుపక్కల పారిశుద్ధ్యం, ఫీవర్ సర్వే చేయాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**కొత్తకోట ఆగష్టు 30 ప్రభాతవార్త :** వర్షాకాలంలో నిలువ నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం డ్రైడే కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు పారిశుద్ధ్య కార్యక్రమాలు, వివిధ గ్రామాల్లో వచ్చిన ప్రాంతాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. కొత్తకోట మున్సిపాలిటీలో 4, 11 వార్డులు, మదనాపూర్ మండలంలో గోపన్‌పేట ప్రాథమిక సబ్ సెంటర్, నర్సింగాయపల్లి, మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొత్తకోట మండలం నాటెపల్లి గ్రామపంచాయతీల్లో పర్యటించారు. జ్వరం వచ్చిన ప్రాంతంలో పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చుట్టుపక్కల ప్రాంతంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను శుభ్రం చేయించి పాజిటివ్ వచ్చిన ఇంట్లో పేరత్ర్యన్ మందు పిచికారి చేయించాలని సూచించారు. వైద్య, పారిశుద్ధ్యం సిబ్బంది సమన్వయంతో పని చేసి మరిన్ని పాజిటివ్ కేసులు కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. గోపన్‌పేట ప్రాథమిక సబ్ సెంటర్లో మొక్కను నాటిన కలెక్టర్ అవుట్ పేషంట్స్ రిజిస్టరు, మందుల నిల్వ రిజిస్టర్ ను పరిశీలించారు.



పారిశుద్ధ్యం పై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించుకున్న జిల్లా కలెక్టర్**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఈ మధ్యకాలంలో వచ్చిన అవుట్ పేషంట్లు, అందులో జ్వరంతో వచ్చిన వారు ఎంతమందిచ ఎంతమందికి రక్త నమూనాలు సేకరించారు. వాటిలో పాజిటివ్ కేసులు ఎన్ని అని ప్రశ్నించారు. బర్త్ ప్లాన్ ఈ.డి.డి రిజిస్టరు ను పరిశీలించారు. రక్త పరీక్షలు సరిగ్గా చేస్తున్నారా లేదా అని పరిశీలించడానికి కలెక్టర్ స్వయంగా రక్త నమూనా ఇచ్చి డెంగ్యూ, సి.బి.పి పరీక్షలు చేయమని ల్యాబ్ టెక్నీషయన్ కు ఇచ్చారు. రక్త పరీక్ష నిర్వహించిన విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాటేపల్లి మండల ప్రాథమికొన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కొత్తకోట మండలంలోని నాటేపల్లి మండల ప్రాథమికొన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. పాత పాఠశాల భవనం శిధిలావస్థలో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి రేపటిలోగా ఇవ్వాలని పంచాయతీ రాజ్ డి.ఈ ని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేసిన పనులను పరిశీలించారు. జిల్లా వైద్య శాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. ప్రవలిక, కొత్తకోట ప్రత్యేక అధికారి స్వరన్ సింగ్, మదనాపూర్ ప్రత్యేక అధికారి మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ సూర్య కుమార్, అబ్రహం లింకన్, ఎంపీడీఓ లు రవీందర్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ శివ కుమార్ మండల విద్యాధికారి కృష్ణయ్య, నాయకులు బీమపల్లి , కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హాస్పిటల్ లో రక్త పరీక్షలు చేయుంచుకుంటున్న కలెక్టర్

# నల్లకుంటను కాపాడండి..

- చెరువులు, కుంటల్లో ఆక్రమణలు ఆపాలి
- జడ్చర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం
- అందజేసిన ప్రజాసంఘాలు

**జడ్చర్ల, ఆగష్టు 29 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరకుంట నల్లకుంట చెరువులను కాపాడాలని, ఆక్రమణలను అడ్డుకోవాలని కోరుతూ జడ్చర్ల తహసిల్దార్ సత్యనారాయణరెడ్డికి ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపల్ పరిధిలో అక్రమంగా చెరువు, కుంటలను ఆక్రమిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలో ఉన్న నల్లకుంట అక్రమ చెరువులో నిర్మాణాలను నిలిపివేయాలని స్థానిక తహసిల్దార్ సత్యనారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉదయమిత్ర ఎన్.యాదగిరి మాట్లాడుతూ జడ్చర్లలోని నల్లకుంట, ఊరచెరువును కాపాడాలని భవిష్యత్ తరానికి నీరందించే చెరువులు, కుంటలన్నీ కబ్జాలకు గురవుతుంటే స్థానికంగా ఉన్న ప్రజలు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరారు. బాదేపల్లిలోని చెరువు, కుంటలను అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయని భవిష్యత్తులో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ప్రస్తుతం బాదేపల్లి నడిబొడ్డున ఉన్నటువంటి నల్లకుంట చెరువులో అక్రమ నిర్మాణాలకు శిఖం ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ నాళాలను కాపాడానలి కోరారు. అధికారులు తక్షణమే జోక్యం కల్పించుకుని నిర్మాణాలను కూల్చివేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగు సత్తయ్య, భాగీ కృష్ణయ్య, కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, కోట్ల ప్రశాంత్‌రెడ్డి, అనిల్‌కుమార్, జగన్, శ్రీనునాయక్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం
అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు, కౌన్సిలర్లు

# దేశం కోసం ధర్మంకోసం పనిచేసే పార్టీ బిజెపి పార్టీ

**బిజెపి పార్టీ అలంపూర్ ఇంఛార్జి రాజగోపాల్**

**కెటిదొడ్డి, ఆగష్టు 29 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల కేంద్రం బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు హన్మిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అలంపూర్ ఇంఛార్జి రాజగోపాల్ హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో వేలాది పార్టీలో ఉన్న ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశంకోసం ధర్మంకోసం పని చేస్తుందని నిజమైన సెక్యులర్ పార్టీ బిజెపి అని అన్నారు. 02.09.2024 (సోమవారం) సభ్యత్వ నమోదు కార్యక్రమం మాన్యశ్రీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ మొదటి సభ్యత్వం తీసుకుంటారు. 03.09.3034 (మంగళవారం) రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 4,5న జిల్లా కేంద్రాలలో ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 6వ తేదీ మండల కేంద్రాలలో ప్రారంభంతో పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేయాలని ప్రతి పోలింగ్ బూత్‌లో 200ల మందికి తగ్గకుండా సభ్యత్వాలు చేయాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో సభ్యత్వం చాలా ఉపయోగపడుతుందని జిల్లాలో డికె అరుణమ్మ పార్లమెంట్ సభ్యురాలు నాయకత్వంలో పెద్ద ఎత్తున మెజార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ శ్రీపాదరెడ్డి, కో కన్వీనర్ సాయన్న, కృష్ణకాంత్, కార్యదర్శి రాములు, పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర భీమిరెడ్డి, సూర్యకాంత్, జయన్న, విజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి పార్టీ అలంపూర్ ఇంఛార్జి రాజగోపాల్

# వీపనగండ్ల మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్‌పాషా**

**వీపనగండ్ల ఆగష్టు 30 ప్రభాతవార్త :** గోవర్ధగిరి, గోపాల్‌దిన్నె గ్రామాల మీదుగా వీపనగండ్ల మండల కేంద్రానికి బస్ సౌకర్యం కల్పించాలని గోవర్ధగిరి మెయిన్ రోడ్డుపై బస్సు సౌకర్యాలు కల్పించాలని రాస్తారోకో కార్యక్రమం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అని ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్‌పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా నుండి ఇప్పటివరకు గోవర్ధగిరి నుండి మండల కేంద్రానికి, అదేవిధంగా గోపాల్‌దిన్నె గ్రామాలకి బస్సు సౌకర్యం లేనందువల్ల మండల కేంద్రానికి వెళ్లే మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో స్థానిక మంత్రికి తెలియచేసిన బస్సులు నడిపిస్తామని చెప్పినా ఇప్పటివరకు వేయలేదు, కొల్లాపూర్ డిపో మేనేజర్ తో మాట్లాడిన స్పందన లేదు, కాబట్టి కొల్లాపూర్ డిపోకు కొత్త బస్సులు పెంచి బస్సు వెళ్ళని ప్రతి గ్రామంలో బస్సు సౌకర్యం కల్పించాలని, వారం రోజుల్లోపు గోపాల్‌దిన్నె, వీపనగండ్ల మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించకపోతే ఇదే రోడ్డుపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నిరంజన్, ఖాజా హుస్సేన్, రవి ప్రసాద్, నాయకులు కిరణ్, అహ్మద్, శ్రీనివాసులు, వెంకటస్వామి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

# షరతులు లేకుండా రుణమాఫీ చేసి రైతుకు భరోసా ఇవ్వాలి

**వీపనగండ్ల ఆగష్టు 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే రెండు లక్షల రుణమాఫీని రైతులకు చేస్తుందో దాన్ని షరతులు లేకుండా రుణాలు తీసుకున్న అందరి రైతులకు రుణమాఫీని వర్తింపజేయాలని సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎంబి జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం ఎం కృష్ణయ్య అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సందర్భంగా పాసుబుక్ ఉన్న ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తీరా వచ్చేసరికి 2018 డిసెంబర్ నుండి 2000,2023 డిసెంబర్ 9 వరకు కట్ ఆఫ్ డేటు పెట్టడం వల్ల అనేకమంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని అందులో ఇప్పటివరకు 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణ మాఫీ జరిగిందన్నారు. రేషన్ కార్డు లేదని ఆధార్ కార్డు లింక్ లేదని ఇతన టెక్నికల్ అంశాలతో రైతులను గందరగోళ పరుస్తున్న అన్నారు. 2 లక్షల రూపాయలు ఉన్న రైతులకు పైన ఉన్న డబ్బులు కడితే ఇస్తామంటున్నారు. కానీ బ్యాంకుల దగ్గరికి వెళితే కట్టించుకోవడం లేదు, కాబట్టి ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు భరోసా అభిప్రాయాల పేరుతో కాలయాపన చేసి రైతులకు పెట్టుబడి సహాయం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వడ్డీలు తీసుకొని వ్యవసాయం చేస్తుందన్నారు. వెంటనే రైతు భరోసా డబ్బులు రైతులకు జమ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభలు నవంబర్ 9,10 లేదీలలో వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ మహాసభ జయప్రదం కోసం సెప్టెంబర్ 14 వ తేదీన ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబోతున్నట్లు వారు తెలిపారు. మహాసభ జయప్రదం కోసం మండలంలోని ప్రముఖులు, మేధావులు, వ్యాపారులు, రైతులు, కూలీలు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి డి బాల్‌రెడ్డి, మండల కార్యదర్వి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబాషా, మురళి, మండల నాయకులు ఆరు మౌలాలి, సిహెచ్ వెంకటయ్య, ఖాజా హుస్సేన్, రవి ప్రసాద్, వి కృష్ణయ్య, బాలగౌడు, నిరంజన్, నాగరాజు, రాముడు పాల్గొన్నారు.



మండల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



**భూత్పూర్, ఆగష్టు 30, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి జక్కిరెడ్డి కుమారుడు సమరసింహ్మారెడ్డి వివాహం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన మూస సాయిలు, తూము శ్రీనివాస్‌రెడ్డి, మొల్గర నర్సింహులు గౌడ్, బోల వెంకట్రాములు, ఆగిరి సత్యం, సత్తూర్ తిరుపతయ్య గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ సదానంద్‌గౌడ్‌తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచి, కాంగ్రెస్ నాయకుడు హస్నాపూర్ కొండయ్యతో పాటు బీజేపీ నేత సత్తూర్ సత్తయ్యగౌడ్‌లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## దోమల నివారణకు పిచికారి



**వెల్దండ, ఆగస్టు30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వివిధ పాఠశాలలు, కాలనీలు, జాతీయ రహదారులపై దోమల నివారణకై గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా స్ప్రే చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గిరి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించడంతో పాటు ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామస్తులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా సరిచేయాలి...



పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న ఎంపీఓ లక్ష్మణ్

**వెల్దండ, ఆగష్టు 30 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా తయారు చేసే ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేయాలని ఎంపీఓ లక్ష్మణ్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఓటర్ జాబితాకు సంబంధించిన తయారీని పరిశీలించారు. తప్పులు లేని ఓటర్ జాబితాను తయారు చేసి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయండి

**పెబ్బేరు ఆగష్టు 30 ప్రభాతవార్త :** పెబ్బేర్ మున్సిపల్ పరిధిలో పెబ్బేర్ నుండి వనపర్తి పోయే రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్లాట్లు ఇచ్చి న్యాయం చేయాలని శుక్రవారం రోజు మున్సిపల్ కమిషనర్, చైర్మన్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రోడ్డు విస్తరణలో మేము చాలా విలువైన ఇల్లును షాపులను కోల్పోయామని ఇంతవరకు మాకు ఎలాంటి న్యాయం చేయలేదని ఇప్పటికైనా స్పందించి త్వరగా మాకు ప్లాట్ ఇచ్చి ఇల్లు కట్టెయగలరని మున్సిపల్ చైర్మన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి స్వామి, శ్యామలాల్, సోమనాథ్ భాస్కర్, రాఘవేందర్, కృష్ణాజి పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించిన కౌన్సిలర్, చైర్మన్

**పెబ్బేర్ ఆగష్టు 30 ప్రభాత వార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో చౌరస్తా నుండి బస్టాండ్‌కి పోయే దారిలో రమేష్ కిరణం జనరల్ స్టోర్ దగ్గర చెట్టు కొమ్మ విరిగి పడింది. కరెంట్ వైర్ల మీద పడింది. వాన పడినప్పుడు ఆ చెట్టుకు షార్ట్ వచ్చి చానా ఇబ్బందిగా ఉంది స్పందించిన చైర్మన్ కరుణశ్రీ ,కౌన్సిలర్ పద్మా , వేణు యాదవ్ దానిని తొలగించడం జరిగింది. వెంటనే తొలగించినం దుకు షాపు యజమానులు కౌన్సిలర్ పద్మా, వేణు యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు.



## రుణమాఫీ కోసం రేషన్ కార్డు లేని రైతుల వివరాల నమోదు



రైతుల వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు

**ఇటిక్యాల ఆగష్టు 30 ప్రభాతవార్త:** రేషన్ కార్డులు లేని రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు ప్రత్యేక యాప్ ద్వారా అలాంటి రైతులను వివరాలను సేకరించి నమోదు చేస్తూ ఆ కుటుంబ సభ్యులను ప్రత్యేక యాప్ ద్వారా ఫోటోలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. గురువారం మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో రేషన్‌కార్డులు లేని బ్యాంకులలో రుణాలుతీసుకున్న రైతుల వివరాలను సేకరిస్తూ ఆకుటుంబ సభ్యుల వివరాలను ప్రత్యేక యాప్‌లో మండల వ్యవసాయ అధికారి రవికుమార్ నమోదు చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని అల్లంపూర్ డివిజన్‌ఏడిఏ సక్రియ నాయక్ ధర్మవరం గ్రామానికి చేరుకుని రైతు వేదికలో రేషన్‌కార్డు లేని రైతుల వివరాల నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గ్రామం లో గల 167 మంది రేషన్ కార్డు లేని రైతుల వివరాలను సేకరించి పకడ్బందీగా చేపట్టాలని మండల వ్యవసాయఅధికారి ఆదేశించారు. వచ్చే నెల సెప్టెంబర్ 10వ తేది వరకు ప్రతి గ్రామంలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏడిఏ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వేదవతి తదితరులు పాల్గొన్నారు.

## కవిత బెయిల్ రావడం పట్ల హర్ష వ్యక్తం

**● జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు విజయ్**

**కొత్తకోట ఆగష్టు 30 ప్రభాతవార్త :** జాగృతి మహిళా వ్యస్థాపకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పై విడుదల కావడం పట్ల జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దాసరి విజయ్ ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు ప్రజల మద్యనే ఉండి ప్రజల హక్కుల, మహిళ సంక్షేమం కోసం పోరాడిన యోధురాలు తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మను ఆనాడు ఆంధ్ర పాలనలో హేళనకు గురైన మన సాంస్కృతిని నలుమూలల వ్యాప్తి చేసి తెలంగాణ బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసిందని అన్నారు. నేడు అనేక దేశాల్లో బతుకమ్మ ఆడుతున్నారు అంటే కవిత కృషి ఫలితమే అని అన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క మీద అభియోగాలు నమోదయ్యింది మొదలు అన్ని రాజకీయ పార్టీలు దాన్ని వాడుకుని బిఆర్ఎస్ ను దెబ్బతీసె ప్రయత్నం చేశాయని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు అరెస్టు చేసినందుకు ఆ పార్టీకి తీవ్ర నష్టం కలిగిందని, కాంగ్రెస్ బీజేపీ రెండు పార్టీలు మూకుమ్మడి దాడి చేసి తెలంగాణ మీద పట్టు సాధించాయని అన్నారు.

## కోర్టు కొరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మార్పు



మున్సిఫ్ కోర్టు భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్,ఆగష్టు 30 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మక్తల్ మున్సిఫ్ కోర్టు కొరకు కొన్ని రోజుల నుంచి స్థల పరిశీలన చేసి భవన స్థలాన్ని పరిశీలించి చివరగా తన క్యాంపు కార్యాలయాన్ని కోర్టు భవనంగామార్చాలనిఆదేశాలిచ్చారు. తన క్యాంపు కార్యాలయాన్ని పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి అతిథి గృహాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంగా మార్పు చేశారు. ఈ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. క్యాంపు కార్యాలయ తాళాలను మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు నారాయణపేట ఎంతోదూరంగా ఉండడం వలన రాకపోకలకు సమయం వృధా కావడం, దూరంగా ఉండటం ప్రజలు అనేక పాట్లు పడడం తనకు ఇష్టం లేదని తన క్యాంపు కార్యాలయాన్ని కోర్టు భవనంగాతీసుకోమని సంబంధితకోర్టు అధికారులకుతెలియజేశానన్నారు. తనక్యాంపు కార్యాలయాన్ని పంచాయతీశాఖ శాఖ భవనంలో ఐసిడిఎస్ శిశు సంక్షేమ వారికి దగ్గర్లో ఉన్న భవనాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ తరహాలోమక్తల్‌లో కూడా అక్రమనిర్మాణాలపై హైడ్రా ప్రయోగిస్తామని సమావేశంలో అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటిసిలక్ష్మారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, గొల్లపల్లి నారాయణటౌన్ అధ్యక్షులు రవికుమార్ పాల్గొన్నారు.

## బిసి వర్గానికి సమన్యాయం చేయండి

**మక్తల్ టౌన్,ఆగష్టు 30 ప్రభాతవార్త:** ఆర్అండ్‌బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు ముగ్గురు బిసి ఎమ్మెల్యేలకు మంత్రి పదవులివ్వాలని, హోంశాఖ, విద్యాశాఖలను బిసిలకే కేటాయించాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. మా ఏడవ గ్యారంటీ సామాజిక న్యాయమని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీపై నేటి వరకు కార్యాచరణ ఎందుకు రూపొందించలేదని ప్రశ్నించారు. బిసి కులగణన చేపట్టి జనాభా దమాషా నిష్పత్తిన స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్‌లు కల్పించాలని రిజర్వేషన్‌లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సోమప్ప, లక్ష్మయ్య, వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో పేట ఎమ్మెల్యే దంపతులు



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే దంపతులు

**నారాయణపేట టౌన్,ఆగష్టు 30 ప్రభాతవార్త:** నారాయణపేట మండల పరిధిలోని లోకాయపల్లి లక్ష్మమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి, డా. విశ్వజిత్‌రెడ్డి దంపతులు అమ్మవారి సన్నిధికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయకమిటి నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివారెడ్డి, నాయకులు గందెచంద్రకాంత్, కోట్ల రవిందర్‌రెడ్డి, జొన్నల సుభాష్, సింగారం శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న నాయకులు

**ఖిల్లాఘణపురం ఆగష్టు 30 ప్రభాత వార్త :** మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడు పండుగ సాయన్న కంచు విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం మండల కేంద్రంలో మండల మత్స్యకారులు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యకారుల సంఘం ఉపాధ్యక్షులు కృష్ణ మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ పండుగ సాయన్న పేద ప్రజల కోసం అప్పటి రజాకార్లతో పోరాటం చేసి దేశముకులతో కొట్లిడి ఉన్న వారిని దోచి ఆర్థికంగా వెను కబడిన సామాజిక వర్గాల వారికి తోచిందిపంచిపెట్టి బలహీనవర్గాల నాయకుడిగా గుర్తింపు పొందా మని ఉమ్మడి పాలమూరు జిల్లాలో పండుగ సాయన్నకు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 9ఫీట్ల ఎత్తుతో పండుగ సాయన్న కంచు విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు జిల్లాలోని అన్ని కులాలకు చెందిన బడుగు బలహీన వర్గాలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోనెల శ్రీనివాస్, శంకర్, బోనాల విష్ణు, రామ్ చందర్, గొడుగు సత్యం, చెన్నయ్య, చింతల శేఖర్, గట్టుకడపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్ సల్కలాపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల దిగ్బంధం

**వెల్దండ, ఆగష్టు30 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కాలనీలకు వెళ్లే రహదారిపై కొందరు వ్యక్తులు కడ్డీలు వేసి పెన్సింగ్ చేశారు. అదే కాలనీకి చెందిన ఇతర వ్యక్తులు రహదారులపై ముళ్ల కంచెలు వేసి దిగ్భందం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఇరు వర్గాలతో మాట్లాడి కాలనీలకు వెళ్లే రహదారులపై ఏర్పాటు చేసిన కడ్డీలు, కంచెలను తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కుమారస్వామి మాట్లాడుతూ ఇరువర్గాలు కూర్చొని మాటాడుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని కానీ, రోడ్లకు అడ్డంగా కంచెలను ఏర్పాటు చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవలు సద్దుమనిగి కాలనీల్లో ఏర్పాటు చేసిన కంచెలను తొలగించారు.



కాలనీలోని రోడ్డుపై వేసిన కంచే



ఇరు వర్గాలతో మాట్లాడుతున్న ఎస్ఐ కుమారస్వామి

# ఆర్థికాభివృద్ధికి మహిళా శక్తి యూనిట్లు ఎంతగానో దోహదపడతాయి

**సెప్టెంబర్ 1నుండి 30 వరకు అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు వర్ణమాల నేర్పించాలి : గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**



కిరాణ షాపును ప్రారంభిస్తున్న గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



అంగన్వాడి కేంద్రంలో మాట్లాడుతున్న కలెక్టర్

**గద్వాల ఆగష్టు 30 ప్రభాతవార్త:** అంగన్వాడి కేంద్రాలలో ఉన్న చిన్నారులకు సెప్టెంబర్ 1 నుండి 30 వరకు వర్ణమాలలను సరిగా పలకగలిగే స్థాయికి చేరుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అంగన్వాడి టీచర్లకు ఆదేశించారు. శుక్రవారం కాలూర్ తిమన్ దొడ్డి మండలంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆవరణంలో పూల మొక్కను నాటారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు సరైన విద్యాను అందుకోవడంలో కొన్ని లోపాలు ఉన్నాయని. ముఖ్యంగా వర్ణమాల నేర్పడంలో తగిన శ్రద్ధ లేదు అని అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు వర్ణమాలను అర్థం చేసుకుని, అవి సరిగా పలకగలిగే స్థాయికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి యూనిఫార్మ్స్, స్లేట్స్ వంటి విద్యా సామగ్రి అందించడం జరుగుతుందని తెలిపారు. వాష్ రూమ్ సదుపాయాలు పక్కా ఉండాలని, ట్విన్ సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని, పిల్లలకు త్రాగునీరు సకాలంలో అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఆర్థికాభివృద్ధికి మహిళా శక్తి యూనిట్లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మహిళా శక్తి యూనిట్లను సందర్శించారు. మహిళా శక్తి యూనిట్లలో కిరాణం కుట్టు మిషన్ వంటి ఎంటర్ప్రైజెస్ పనితీరును పరిశీలించారు. మహిళా శక్తి యూనిట్లు తమ స్వయం ఉపాధి కోసం ఎంత వరకు ప్రయోజనం పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కిరాణం, కుట్టు మిషన్ ఎంటర్ప్రైజెస్‌లో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యూనిట్ల నిర్వహణ వాటికి అవసరమైన వసతులపై పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. బ్యాంకు నుండి లక్ష రూపాయల ఋణం పొందడం జరిగిందన్నారు. కుటుంబ స్థాయిలో ఆర్థికాభివృద్ధికి మహిళా యూనిట్లు ఎంతగానో దోహదపడతాయని, తమ స్వయం కృషితో ఎదగాలన్న భావనను కలెక్టర్ ప్రోత్సహించారు. కంప్యూటర్ డిజైన్, పాఠశాల యూనిఫార్మ్‌ల తయారీకి కావలసిన, సదుపాయాలు అందుబాటులో తెస్తామని అన్నారు. మండల పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల సంఖ్య, తరగతుల వవిరాలు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోనివసతులను పరిశీలించారు. పిల్లలను అల్ఫబెట్స్ అడగగా సమాధానం చక్కగా ఇచ్చరని సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థల సామర్థ్యాలను అంచనా వేసి, వారికి కావలసిన విధంగా పాఠాలు నేర్పించలన్నారు. పిల్లలకు యూనిఫార్మ్స్ అందించాలని ఎ.పి.యం వి.ఓ లకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, జిల్లా శిశు సంక్షేమ అధికారి, సుధారాణి, ప్రధానోపాధ్యాయుడు మురళి మనోహర్, అంగన్వాడి సిబ్బంది, స్వయం సహాయక సంఘం మహిళలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 2 నుండి బిజెపి సభ్యత్వ నమోదు

**పార్టీ నాయకులు సభ్యత్వ నమోదు చేయించాలి: బిజెపి ఓబిసి రాష్ట కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్**



బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులను సన్మానించిన బిజెపి నాయకులు

**ఇటిక్యాల ఆగష్టు 30 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలంలో సెప్టెంబర్ 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును చేపట్టాలని రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. గురువారం ఎర్రవల్లి మండలంలో బిజెపి సభ్యత్వ నమోదుపై సన్నాహక సమావేశాన్ని కొదండాపూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు జగదీస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియపై నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ బూత్ స్థాయిలో200 మందికి తగ్గకుండా బిజెపి పార్టీ పరంగా సభ్యత్వాలు నమోదు అయ్యేలా చూడాలని, అలాగే పార్టీ బలోపేతనాకి కృషి చెయ్యాలని సూచించారు. ప్రపంచం లోనే అతి పెద్ద సభ్యత్వం వున్న పార్టీ బిజెపి పార్టీ అని సెప్టెంబర్ 2వ తేదీ నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని అత్యధికంగా సభ్యత్వాలు చేసి రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించే విధంగా ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడాలని వివరించారు. అనంతరం ముఖ్యఅతిథిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోసభ్యత్వ కార్యక్రమం కో కన్వీనర్ రాజు మండలం కార్యదర్శి మహేష్, బూత్ అధ్యక్షులు యాదగిరి, దేవేందర్ గౌడ్, పరుశరామ్, వెంకటరాముడు, గోపాల్, రాముడు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద అధ్యాపకులకు పిఆర్‌సిని అమలు పరచాలి

**● పియూ ఒప్పంద అధ్యాపకుల సంఘం డిమాండ్**



మాట్లాడుతున్న అర్జున్‌కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 30 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులకు సెవెంత్ పిఆర్‌సిని అమలు చేయాలని పియు ఒప్పంద అధ్యాపకుల సంఘం డిమాండ్ చేసింది. పాలమూరు యూనివర్సిటీలో పిజి కాలేజీలో ఒప్పంద అధ్యాపకుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ సెవెంత్ పిఆర్‌సి అమలు కోసం ఉన్నత విద్యామండలి వివరాల సేకరణ కోసం యూనివర్సిటీలకు లేఖ రాయడం హర్షించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. తక్షణమే పేస్కేల్ అమలు చేసి, క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు డా. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 11 యూనివర్సిటీలలో పని చేస్తున్న 1445 మందిని ఎలాంటి షరతులు లేకుండా క్రమబదీకరించాలని, క్రమబద్ధీకరణ ఆలస్యమైతే జాబ్ సెక్యూరిటీతో కూడిన పేస్కేల్‌ను అమలు పరచాలని, అన్ని యూనివర్సిటీలో ఉన్న సంఘాలు ఒకే తాటిపైకి రావాలని, అన్ని యూనివర్సిటీ రిజిస్ట్రాంలు తక్షణమే ఉన్నత విద్యా మండలికి సరైన డేటా పంపాలని అన్నారు. సమావేశంలో డా. రవికుమార్, సుదర్శన్‌రెడ్డి, డా.జిమ్మీ కార్టన్, మధు, డా.చంద్రశేఖర్, రాంమోహన్, చెన్నయ్య, డా.సిద్దా రామగౌడ్, మాధురి, డా.బృందాదేవి, ఆయేషా హష్మీ పాల్గొన్నారు.

## వైభవంగా మాతా గంగాభవానికి జలాభిషేకం



మంగళహారతులతో వెళ్తున్న మహిళలు , పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,ఆగష్టు30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మాతా గంగాభవాని ఆలయంలో అమ్మవారికి జలాభిషేకాన్ని భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ గంగా భవాని మాతకు ప్రతి ఏటా చివరి శ్రావణ శుక్రవారం జూరాల సమీపంలోని కృష్ణమ్మ జలాలకు పూజలు నిర్వహించి అక్కడి నుంచి పవిత్ర జలాలను గ్రామ పొలిమేరకు తీసుకువస్తారు. అక్కడికి మహిళా భక్తులు మంగళహారతులతో, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలుకుతూ పవిత్ర జలాల శోభాయాత్ర భజన కీర్తనల భక్తి భావంతో పురవీధుల గుండా కొనసాగింది. అడుగడుగునా భజన కీర్తనలతో అడుగుల భజనతో, మహిళల బొడ్డెమ్మలతో శోభయాత్ర శ్రీ గంగాభవాని ఆలయానికి చేరుకుంది. అక్కడ అమ్మవారి విగ్రహానికి వేద పండితులు పవిత్ర జలాలతో జలాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వెండి, ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత మధుసూదన్‌రెడ్డి, శ్రీ మాతా గంగాభవానిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయానికి సౌండ్ సెట్ వితరణ

**జడ్చర్ల,ఆగష్టు 30 ప్రభాతవార్త :** బాదేపల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం బాదేపల్లి పట్టణంలో విద్యానగర్ కాలనీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పంచామృత అభిషేకం కుంకుమార్చన, వస్త్రాలంకరణ, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. నీరడి మల్లికార్జున ముదిరాజ్ కుమార్తె బేబీ సాన్వి జన్మదినం సందర్భంగా భక్తి శ్రద్ధలతో అమ్మవారి దేవాలయానికి మల్లికార్జున్ సౌండ్ సెట్ మైక్ సెట్ వితరణ చేశారు. కార్యక్రమంలో నీరడి చెన్నయ్య, గోనెల రాధాకృష్ణ, ఆధ్యాత్మిక ధార్మిక భక్తి సేవలు, సాహిత్య సాంస్కృతిక సమాజ సేవకు గోనెల రాధాకృష్ణకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జున్నబాయ్, శిరీష్, అభినయ్, సంజయ్, విద్యానగర్ కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.



మైక్‌సెట్ అందజేస్తున్న నీరడి మల్లికార్జున్

## ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 30 ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేసి రియల్ ఎస్టేట్ రంగాన్ని బ్రతికించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జాక్ (ఎంఆర్ ఎజాక్) మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో వేల కుటుంబాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని నమ్ముకుని బ్రతుకుతున్నారని, ఆ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి గతంలోనే తీసుకుని వెళ్లి పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. దానికి ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మరోసారి మీ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత వరకు మీకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహ్మద్ అహ్మద్ అలీ, హైదర్ అలీ, చందూ యాదవ్, రవికిరణ్, ఇ. క్రిష్ణయ్య, ఎ.రామస్వామి, ప్రవీణ్‌కుమార్, హరిబాబు, ఆంజనేయులు, కిరణ్‌కుమార్, టి. వెంకటేష్‌గౌడ్, ఎల్. రమేష్ పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో జైలు శిక్ష

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 30 ప్రభాతవార్త:** దొంగతనం కేసులో నిందితుడికి ఒక సంవత్సరం నాలుగు నెలలు జైలు శిక్ష 200 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగావనపర్తి రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి వివరాల ప్రకారంగా, వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన మంద్ల ఎల్లమ్మ గ్రామము కడుకుంట్ల తను తన సొంత ఇంటి ముందునిద్రిస్తూ ఉండగా కడుకుంట్ల గ్రామానికి చెందిన పానుగంటి రాములు మధ్య రాత్రి తన దగ్గర ఉన్న ఆకు సంచిలో గల 2000 రూపాయలను దొంగలించాడు అని దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై ప్రస్తుత వనపర్తి టౌన్ 2 ఎస్సై రామరాజు కేసు నమోదు, విచారణ చేసి కడుకుంట్ల గ్రామానికి చెందిన పానుగంటి రాములు తండ్రి వెంకటయ్య వయసు36, ఇతనిపై కేసుకు సంబంధించినచార్జిషీట్ జ్యూడిషియల్ సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నందు ఛార్జ్ షీట్ వేశారు. వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్, ఆదేశానుసారం సీఐ వనపర్తి, ఎస్సై వనపర్తి రూరల్ కు సాక్షులను కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటివేట్ చేయడం జరిగింది. వనపర్తి రెండవ అడిషనల్ కోర్టులో కేసు విచారణ చేపట్టి రెండవ అడిషనల్ కోర్టులో కేసు విచారణ చేపట్టి రెండవ అడిషనల్ జడ్జ్‌వనపర్తి జానకి ఇరువురివాదనలు విన్న తర్వాత నేరస్తుని నెలలు జైలు శిక్ష 200 రూపాయల జరిమానా విధించారు, ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను, ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## రుణమాఫీ కుటుంబ నిర్ధారణ కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఈఏఓ

**గద్వాల, ఆగష్టు30, ప్రభాతవార్త:** పంటల రుణమాఫీ కార్యక్రమములో భాగంగా కాకులవరం గ్రామము యందు జరుగుతున్న కుటుంబ నిర్ధారణ ప్రక్రియ ను జిల్లా వ్యవసాయ శాఖాధికారి గోవింద్ నాయక్ అకస్మికంగా తనిఖీ చేయడం జరిగినదని మండల వ్యవసాయ శాఖదికారి ప్రతాప్ కుమార్ తెలిపారు. కుటుంబ నిర్ధారణ వేగవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి, విస్తర్ణాధి మండలవ్యవసాయాధికారి, విస్తర్ణాధికారులకు ఆదేశించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయధికారి ప్రతాప్‌కుమార్, ఏఈఓలు రవి కుమార్, ప్రవళిక, కీర్తి, హిందూజఉషా, అనుష్‌లుపాల్గొవడం జరిగిదన్నారు.

## బసవేశ్వరుడి జీవితం ఆచరణీయం

**మక్తల్,ఆగష్టు30 ప్రభాతవార్త :** నేటితరం యువతకు మహాత్మా బసవేశ్వరుడి జీవితం ఆచరణీయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ పట్టణ సమీపంలోని దండు క్రాస్ రోడ్డు వద్ద వీరశైవ లింగాయత్ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా బసవేశ్వరుడి విగ్రహాన్ని శుక్రవారం ఆయన గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణుపటేల్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నేరడుగం పశ్చిమాద్రి విరక్తమటం పీఠాధిపతి సిద్ధి లింగేశ్వరస్వామితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపిలు కొండయ్య, చంద్రకాంత్‌గౌడ్, నాయకులు గణేష్, రవికుమార్ పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోయాం..

మొదటి పేజీ తరువాయి భాగం..

వ్యక్తపర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొందరు దుర్మార్గులు మిమ్మల్ని మోసం చేశారని, ప్రభుత్వ భూమిని ఆక్రమించి పేదలతో లక్షల్లో డబ్బులు దండుకొని మోసం చేశారని చెప్పారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తాను శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యే వారికి భరోసానిచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, అండగా తానున్నానంటూ భరోసానిచ్చారు. న్యాయం చేసాతనని హామీ ఇచ్చారు. భవిష్యత్తులోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా శాశ్వతంగా పట్టాలుఅందజేసి, ఇండ్లు కల్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాసిల్దార్ కార్యాలయంలో తమ వివరాలు ఆధార్ కార్డులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మఇండ్లలో వారికే ప్రాధాన్యత కల్పించనున్నట్లు వెల్లడించారు. అనంతరంబాధితులకుఆల్మాస్ ఫంక్షన్‌హాల్‌లో పునరావాసం ఏర్పాటుచేశారు. వారికిభోజనం, దుప్పట్లుతదితరఏర్పాట్లు చేశారు.

## తల్లీ..దీవించమ్మా..

మొదటి పేజీ తరువాయి భాగం..

అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. ఉత్సవాలు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, కౌన్సిలర్లు కావలి శ్రీశైలమ్మ, కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్, ఉమాశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ రేణుక, నాయకులు కావలి నర్సింహులు, రమేష్, బాదేపల్లి రంజిత్‌బాబు, పిట్టల మురళి, అడ్వకేట్ శివకుమార్, అంజిబాబు, జీనురాల సత్యం, బీకేఆర్, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ గిరి కోచింగ్ సెంటర్ గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

**గద్వాల ప్రతినిధి ఆగష్టు30 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ నిర్వహిస్తున్న గిరి కోచింగ్ సెంటర్ గుర్తింపును రద్దుచేసి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థిఫెడరేషన్ నాయకులు చేస్తున్నారు. గిరి కోచింగు సెంటర్ గుర్తింపు చేయాలని డిమాండు చేస్తూ, శుక్రవారం డీఈఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల సమయాలలో కాకుండా ఉదయం, సాయంత్రం మాత్రమే శిక్షణా కేంద్రాలకు తాము అనుమతిచ్చామని పాఠశాల వేళలో కోచింగ్ నిర్వహణకు ఎటువంటి అనుమతిఇవ్వలేదని విద్యాశాఖ అధికారులే చెబుతున్నారని అన్నారు. అటువంటప్పుడు జిల్లా కేంద్రంలోని భీమ్‌నగర్‌లో ఉన్న గిరి కోచింగు సెంటర్ గురుకుల నవోదయ శిక్షణ పేరుతో తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కోచింగు సెంటర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పాఠశాల తరహాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ నిర్వహిస్తున్న ఈ కోచింగు సెంటర్ గుర్తింపును రద్దు చేసి నిర్వాహకులలోఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఇదే కొనసాగితే ఇక పాఠశాలలు ఉండవని కేవలం కోచింగు సెంటర్‌లు మాత్రమే ఉంటాయని అన్నారు. గురుకుల నవోదయ ప్రవేశాలు వస్తాయనే ఆశతో ఆర్థికంగా ఇబ్బంది ఉన్న అప్పులు చేసి మరికొచింగ్ సెంటర్ కు విద్యార్థులను పంపుతున్నారని, రేపు విద్యార్థి చదివిన పాఠశాలపై విచారణ జరిపితే అంతిమంగా నష్టపోయేది విద్యార్థులే అని అన్నారు. ఇప్పటికైనా జిల్లా మండల విద్యాఅధికారులు జిల్లా వ్యాప్తంగా తమ తమ మండలాల పరిధిలోని శిక్షణకేంద్రాలను సందర్శించి పాఠశాల సమయాలలోనే నడుస్తున్నాయి లేక ఉదయం నుండి రాత్రి వరకు తరగతులు నిర్వహిస్తున్నారా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు ఏ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారో పాఠశాలలకు వెళ్లకుండా ఎవరి అనుమతి తీసుకున్నారో ఈ అంశాలపై విచారణ జరిపించాలని డిమాండుచేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేశ్ కుమార్, వినోద్, శివ, నవీన్, వసంత్, తదితరులు ఉన్నారు.

# ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలి

**◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



జిల్లా ఉన్నత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 30 ప్రభాతవార్త:** స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ ద్వారా వనపర్తి జిల్లాలోని జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పెషల్ సమ్మరీ రివిజన్, దోమల నివారణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇంటింటి సర్వేలో వనపర్తి జిల్లా చాలా వెనుకబడి ఉందని సర్వే వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటి సర్వే ద్వారా 2008 కంటే ముందు పుట్టిన వారి జాబితా 2011 జనాభా లెక్కల ప్రకారం అప్పుడు 4-6 సంవత్సరాల వయస్సు ఉన్న యువత నుండి ఫారం (6) తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఎంతమంది ఉంటారో నివేదికను అందరూ తహశీల్దార్లకు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా పంచాయతీ సెక్రటరీల వద్ద డెత్ రిజిస్టర్ ఉంటుందనీ, దాని ఆధారంగా ఫారం 7 తీసుకొని నోటీస్ జారీ చేసి జాబితా నుండి మరణించిన వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వద్ద పెన్షన్ పొందుతున్న దివ్యాంగుల జాబితా ఇవ్వడం జరుగుతుందని అటి జాబితా ఆధారముగా దివ్యాంగుల నుండి ఫారం (8) తీసుకొని అందరినీ పి.డబ్ల్యూ.డి జాబితాలో చేర్పించాలని సూచించారు. సర్వేలో ఈ మూడు అంశాల పైన దృష్టి పెట్టాలని రెండు రోజుల్లో సర్వే 30 శాతం పూర్తి కావాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల మార్పు చేర్పులు ఉంటే ప్రతిపాదనలు సిద్ధం కావాలని ఆదేశించారు. సెప్టెంబర్ 2 వరకు మెర్జింగ్ ప్రక్రియ పూర్తి కావాలని, సెప్టెంబర్ 6వ తేదీన గ్రామ పంచాయతీ వారీగా ముసాయిదా ఎలక్ట్రల్ రోల్ ప్రింటింగ్ చేసి పోలింగ్ స్టేషన్లో పెట్టాల్సి ఉటుందన్నారు. డెంగ్యూ నివారణపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజలకు దోమల నివారన పై అవగాహన కల్పించాలని అందుకు ఇంటింటికి పాంప్లెట్స్ పంచడం, చెత్త సేకరణ ట్రాక్టర్ ద్వారా టామ్ టామ్ చేయించడం ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో జరగాలని ఆదేశించారు. పాజిటివ్ కేసు జాబితా ప్రతిరోజు సాయంత్రం గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ల వారీగా చిరునామాతో సహా ఇవ్వడం జరుగుతుందని పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాలను ప్రతి రోజు శుభ్రం చేయించడం, ఫాగింగ్ చేయించడం వంటివి జరగాలని ఆదేశించారు. కొత్త కేసులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓపెన్ ప్లాట్స్ లలో పిచ్చి మొక్కలు, నీటి నిల్వ ఉంటే యజమానికి నోటీస్ జారీ చేయాలని అప్పటికి శుభ్రం చేయించు కుంటే జి.పి ద్వారా శుభ్రం చేయించి ప్రభుత్వ భూమి అని ప్లాటుపై బోర్డు పెట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేస్, ఆర్డీఓ పద్మావతి, డిపిఒ రమణమూర్తి, జడ్పి సిఈఓ యాదగిరి, జిల్లా గ్రామీణబివృద్ధి అధికారి ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**■ విజయదశమికి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలి**

**■ సీఎం స్వగ్రామంలో సమీకృత భవనాల నిర్మాణం**

**■ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



గ్రామంలో పర్యటిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**వంగూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామంలో నిర్మించే ప్రభుత్వ భవనాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నిర్మాణమవుతున్న ప్రభుత్వ పాఠశాల, గ్రంథాల యం, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామ పంచాయతీ, బీసీ కమ్యూనిటీ వసతి గృహం, పశువైద్య శాల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని విజయదశమి పర్వదినం సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామంలో దసరా ఉత్స వాల్లో పాల్గొంటారని, అనాటికి పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ, అండర్ డ్రైనేజీ నిర్మాణం, హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై నుంచి కొండారెడ్డి పల్లి వరకు 4 లైన్ల రోడ్డు, విద్యుద్దీకరణ లాంటి అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వంగూరు మండల కేంద్రంలో సమీకృత భవన నిర్మాణం, వంగూరు నుంచి జూపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులను, సర్వారెడ్డిపల్లి నుంచి వంగూరు మీదుగా కొండారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనుల ప్రక్రియను పూర్తయ్యేలా పనులను ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న గుడ్ల సైజు చిన్నగా ఉండకుండా పెద్దగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంగన్‌వాడీకి వస్తున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జి.వి.రమేష్, పంచాయతీ రాజ్ ఏఈ మణిపాల్‌నాయక్, ఆయా శాఖల అధికారులు, మాజీ జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వేమారెడ్డి ఉన్నారు.

# నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**◆ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, ఆగష్టు30 ప్రభాతవార్త :** గణేష్ మంటపాల నిర్వాహకులు నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నారాయణపేట ఎస్పీ గౌతమ్ అన్నారు. శుక్రవారం గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను మండపాల నిర్వాహకులకు జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇందు కోసం ముందుగా నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జన తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. పోలీసుల అనుమతితో ఎక్కడైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు పోలీస్ బందోబస్తు ఏర్పాటు, అత్యవసర సమయంలో త్వరగా చేరుకుని సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.లింగయ్య, సిఐలు శివశంకర్, చంద్రశేఖర్, దస్రునాయక్, రామ్‌లాల్, ఎస్సైలు, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అయిజ సింగిల్ విండో.. సహకార సంఘాలకు ఆదర్శం

**◆ డిసిఓ శ్రీనివాసులు**

**అయిజ ఆగష్టు30, ప్రభాతవార్త:** ప్రథమిక వ్యవసాయ సహకార సంఘాల కేవలం రుణాలు మంజూరు చేసే సంస్థలుగా మాత్రమే కాకుండా, రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జోగులాంబ గద్వాల జిల్లా నూతన సహకార శాఖాధికారి డిసిఒ జి. శ్రీనివాసులు అన్నారు. నల్గొండ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఆయన శుక్రవారం అయిజ సింగిల్ విండోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్య మైన ఎరువులు, పురుగు మందులు సరసమైన ధరకు అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను అధిగమించేందుకు అయిజ పిఏపిఎస్ స్వయంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు విక్రయించడం అభినందనీమయని అన్నారు. సొసైటీ ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌ను పరిశీలించిన శ్రీనివాసులు, తాను గత 15 సంవత్సరాలుగా నల్గొండ జిల్లాలో పనిచేశానని, ఎక్కడా కూడా ఇటువంటి సూపర్ మార్కెట్ ఏర్పాటు కాలేదని, ఉమ్మడి మహబూబనగర్ జిల్లాలో కూడా ఇదే ప్రథమమని, కేవలం 10 నెలల్లోనే ఊహించని స్థాయిలో వ్యాపారం జరగడం సంతోషకరమని అన్నారు. సొసైటీ రికార్డులను పరిశీలించిన ఆయన, నాలుడు సంవత్సరాల క్రితం కోటి 25 లక్షల రూపాయాలు నష్టాల్లో ఉన్న ఈ సొసైటీ, ప్రస్తుతం కోటి రూపాయలకు పైగా నష్టాన్ని తగ్గించడమే కాకుండా, ఎలాంటి ఓవర్ డ్యూ లేకుండా సకాలంలో రుణాలను రెన్యువల్ చేయించడం అభినందనీయమని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం కేవలం 7మంది సిబ్బందితో ఉన్న ఈ సొసైటి, ప్రస్తుతం 19 మందికి ఉపాధి కల్పిస్తోందని, ఇది అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్ బోయి ఉసేని, కార్యదర్శి, మల్లేష్, సిబ్బంది జీవన్ శ్రీనివాస్, రఘు, భక్త ప్రహల్లాద్, రాజు పాల్గొన్నారు.

# కసాయి తల్లితండ్రులు!

**-11నెలల పసికందును నడిరోడ్డుపై వదిలివెళ్లిన వైనం**



పసికందును చైల్డ్ వెల్ఫేర్ కౌన్సిలర్‌కు అప్పగిస్తున్న పోలీసులు,స్థానికులు

**భూత్పూర్, ఆగష్టు 30, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో ఓ కిరాణాషాపు ముందర శుక్రవారం తెల్లవారుజాము నాలుగున్నర గంట లకు సుమారు 11 నెలల చిన్నారి పసికందు పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు సంబంధిత భూత్పూర్ స్టేషన్‌కు సమాచారమందించారు. విషయం తెల్సుకున్న పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తన పోలీస్ సిబ్బంధి రంజిత్, మొగిలిరెడ్డిలనే పోలీస్ కానిస్టేబుల్స్‌ను వెంటబెట్టుకుని హుటాహుటిన ఇక్కడికి చేరుకుని వాకబు చేశారు. ముక్కుపచ్చలారని పసికందు బాలుని గుర్తించి వెంటనేశిశు సంక్షేమాధికారి కార్యాలయానికి సమాచారమందించి చైల్డ్‌వెల్ఫేర్ కౌన్సిలర్ యాదగిరికి బాలుని తగు సంరక్షణ నిమిత్తం అప్పగించినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## వాగు ఉధృతికి కొట్టుకుపోయి మహిళా మృతి

**పాన్‌గల్ ఆగష్టు 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన అలివేలమ్మ, (65) వాగులో కొట్టుకుపోతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు వారు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అలివేలమ్మ శుక్రవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం కూలీ పనులకు వెళ్తుండగా సమీపంలోని అయ్యన్న మొత్త దగ్గర వాగు దాటుతండగా రాత్రి కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మృతి చెందడం జరిగిందన్నారు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# మండల స్థాయి క్రికెట్ పోటీల్లో పేట విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు కప్పు అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, ఆగష్టు 30 ప్రభాతవార్త :** మండల పాఠశాల స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో పేట ప్రభుత్వం ఉన్నత పాఠశాల గ్రౌండ్ ప్రథమ స్థానం పొంది కప్పు సాధించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా ఆటల్లో కూడా నైపుణ్యం సాధించాలన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఎండి అబ్దుల్ ఘని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ముఖ్య అతిథిగా విరామ వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నవీరయ్య, శ్రీసాయి, వ్యవస్థాపకురాలు లలిత, వ్యాయామ ఉపాధ్యాయులు రమణ, నరసింహులు, అత్తర్ పాషా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిఎంకు సన్మానం



**నారాయణపేట టౌన్, ఆగష్టు 30 ప్రభాతవార్త :** నారాయణపేట డిఎం లావణ్య శుక్రవారం తెలంగాణ మజ్దూర్ యూనియన్ తరఫున పూలబొకేను అందజేసి శాలువాతో సన్మానం చేశారు. సన్మానించిన వారిలో పిఎస్ ఎన్.రెడ్డి, మధు, రవి, సురేష్, ఎంఎంరెడ్డి, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీనివాసులు, బాలయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల ఇండ్లు కూల్చడం అన్యాయం

**- మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య**



బాధితులతో మాట్లాడుతున్న కోడ్గల్ యాదయ్య

**జడ్చర్ల, ఆగస్టు30, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 523లో కనీస సమాచారం లేకుండా వికలాంగుల ఇండ్లు కూల్చడం సరికాదని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లోని సర్వే నెంబర్523 బాధితులు చేపట్టిన రిలే దీక్షలను సందర్శించారు. పరామర్శించి వారితో మాట్లాడారు. కూల్చిన 75ఇండ్లలో 25ఇండ్లు వికలాంగులవే ఉన్నాయని తెలిపారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాల్లోనే వారు ఇండ్లు నిర్మించుకున్నారని ఇప్పుడు మళ్లీ కూల్చడం ఏంటని, బాధితులకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవులు, బిచ్చానాయక్, శంకర్ తదితరులు ఉన్నారు.

# టెన్నికాయిల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులకు మెమెంటోలు అందజేసిన దృశ్యం

**మక్తల్, ఆగష్టు30 ప్రభాతవార్త:** పట్టణంలోని సాయి జ్యోతి హైస్కూల్ వద్ద శుక్రవారం జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక చేశారు. బాలికల విభాగంలో కె.బిందు, భావనశ్రీ, కీర్తన (ధన్వాడ), కీర్తి, అశ్విని (మక్తల్), బాలుర విభాగంలో బి. శ్రావణ్, శంకర్ (ధన్వాడ) అజయ్‌కుమార్, శ్రీనివాస్, కార్తికేయ (మక్తల్) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 1 నుండి 3 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దీప తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన బాలబాలికలకు విశ్రాంత పీఈటి గోపాలం మెమెంటోలు, మెడల్స్‌ను అందజేశారు. సాయిజ్యోతి పాఠశాలకరస్పాండెంట్ నర్సింలు, ఉపాధ్యాయులు నరసింహులు, వెంకటయ్య, గోపాల్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, పీఈటీలు తులసీదాస్, అమ్రేష్, రమేష్‌కుమార్, దామోదర్, రాకేష్, ఆంజనేయులు, డి. రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు గద్వాలకు ఎంపీ డాక్టర్ మల్లు రవి రాక

**గద్వాల, ఆగష్టు 30 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం లో పాల్గొనేందుకు ఎంపీ డాక్టర్ మల్లు రవి వస్తున్నారు. అన్ని కాంగ్రెస్ నాయకులు రవి తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రేపు ఉదయం 11.00 గంటలకు జరిగే కార్యమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి వస్తున్నట్లు తెలిపారు. సమావేశానంతరం జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య క్యాంప్ కార్యాలయాన్నికి చేరుకుంటారని, కావున కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు , మండల నాయకులు, కార్యకర్తలు రావాలన్నారు.

# జాతరలో షీ టీమ్ పోలీసుల అవగాహన



**నారాయణపేట టౌన్, ఆగష్టు 30 ప్రభాతవార్త:** మండలంలోని లోకాయపల్లి లక్ష్మమ్మ జాతరలో శుక్రవారం షీటీం పోలీసులు జాతరకు వచ్చిన భక్తులకు షీటీంపై, మహిళపై జరుగుతున్న నేరాలు, చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పవిత్ర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన లైంగిక వేధింపులకు గురైన షీటీం పోలీసులకు సెల్ నంబర్ 87126 70398కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు తెలపాలని కోరారు. షీటీం పోలీసులతో పాటు తదితరులు ఉన్నారు.

# గణేష్ విగ్రహాల ప్రతిష్ట కొరకు యాప్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

**ఇటిక్యాల ఆగష్టు 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాలలో వచ్చే నెల సెప్టెంబర్ లో వినాయక చవితి పండు గను పురస్కరించుకొని ప్రతిష్టించే గణేష్ విగ్రహాల ఏర్పాటు కొరకు పోలీస్ పోర్టల్ తెలంగాణ పోలీస్ అనే యాప్ ద్వారా గణేష్ విగ్రహాల ప్రతిష్ట నిర్వాహకులు దరఖాస్తులు చేసుకోవాలని ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ సూచించారు.

# ప్రతి పోలీసు కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి



యూనిట్ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** జిల్లాలో విధి నిర్వహణలో పనిచేస్తున్న పోలీసు కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలో నూతనంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన యూనిట్ ఆసుపత్రిని సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలోపోలీసు కుటుంబాల కోసంఒకే ఆసుపత్రి ఉన్నదని, నేడు జిల్లా ఎస్పీ చొరవతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆసు పత్రిని ఒక వైద్యుడిగా ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని కలిగి స్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులంతా ఓపినిపొంది సేవలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడమే లక్ష్యంగా సాధన చేయాలని కోరారు. అంతకు ముందు పోలీస్ ఆసుపత్రికి చేరుకున్న వారికి పోలీసులు ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్ఛాలు అందించి ఆహ్వానించారు. అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి వైద్య పరీక్షలు చేయించు కున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వరాజ్యలక్ష్మి, డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్, కనకయ్య తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**■ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి**



కారు సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**బిజినపల్లి, ఆగష్టు 30 ప్రభాతవార్త:** యువత వృత్తి విద్య కోర్సుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్ సర్వీసింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా ఉపాధి లభించడం సాధ్యం కాదని సమాజంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని గుర్తించి నైపుణ్యాభివృద్ధితో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. యువత తమ సొంత కాళ్లపై ఎదిగి నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో కారుల వినియోగం పెరగడానికి గుర్తించి సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన యజమాని సొప్పరి పరశురాములును ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మిద్దె రాములు, అమృత్‌రెడ్డి, గంగనమోని తిరుపతయ్య, కర్నాటి తిరుపతయ్య, గోవిందురామకృష్ణ, నాగరాజు, చటమోని తిరుపతయ్య, వాలియానాయక్, చిక్కోంద్రరాములు, నగేష్, స్టార్‌రాజు, హనుమంత్‌రెడ్డి, బంగారయ్య, సొప్పరి బాలస్వామి, కాశి, శేఖర్, జయకృష్ణ ఉన్నారు.

# చెరువులు కబ్జా చేసింది..గుట్టలు కరిగించింది మీరు..

**▶ అలజడి సృష్టించడానికే ప్రయత్నం..**

**▶ నిజమైన అర్హులకు న్యాయం చేస్తాం..**

**▶ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉన్న పట్టణంలో అలజడి సృష్టించాలని, ఏం చేయాలో తోచక ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలనే మాజీ మంత్రి బాధితులను రెచ్చగొడుతున్నారని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ ఆరోపించారు. మహబూబ్‌నగర్ డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లోని సర్వే నెంబర్523లో మొత్తం 83.23ఎకరాల భూమి ఉందని, అందులో 12ఎకరాల్లో 310 డబుల్ బెడ్రూంలు, మిగతా జాగాలో స్మశాన వాటిక ఉందన్నారు. గతంలోఓ కాంగ్రెస్ ప్రభుత్వం 2వేల పట్టాలు అందజేయగా బీఆర్ఎస్ హయాంలో వాటిని తీసుకొని డబుల్ బెడ్రూం కట్టిస్తామని చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. నిజంగా అక్కడ నివాసం ఉండి ఉంటే ఇండ్లు కూలగొట్టేవారు కాదని, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి రేకులు వేసి ఇండ్లకు తాళాలు వేసుకొని వేరే చోట నివాసం ఉంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేదల వద్ద డబ్బులు వసూలు చేసి నకిలీ పట్టాలు అందజేశారని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం 60, 75గజాలు ఇస్తే ఇవాలా 120,150 గజాలు ఎలా అయ్యిందని ప్రశ్నించారు. అక్కడ నివాసం ఉంటున్న వారు ఎవరూ స్థానికులు కాదని, 2లక్షలకు ప్లాట్ అంటే కొనుగోలు చేసి మోసపోయారని చెప్పారు. నిజమైన అర్హులుంటూ తాము న్యాయం చేస్తామని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. మాజీ మంత్రి హాయంలో చెరువులను కబ్జా చేశారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని, గుట్టలను సైతం కరిగించారని దుయ్యబట్టారు. తమది పేదల ప్రభుత్వమని అర్హులకు న్యాయం చేస్తామన్నారు.

## విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం

**నారాయణపేట టౌన్, ఆగష్టు 30 ప్రభాతవార్త :** త్రిదండి చిన్నజీయర్‌స్వామి ఆదేశాలతో ప్రజ్ఞా వికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో హంసవాహిని స్కూల్ విద్యార్థులు పాల్గొని జిల్లాస్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు వ్యాసరచన పోటీలో ఎంపికైన దీపిక (అమిన్‌పూర్) ప్రథమ, నితిన్ (వత్తుగుండ్ల)ద్వితీయ, చిత్రలేఖనపోటీ ఎల్లప్ప (భైరంకొండ) ప్రథమ బహుమతులను సాధించారు. వీరిని స్థానికఎమ్మెల్యే చిట్టెంపర్ణికరెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి ఎండి అబ్దుల్ ఘని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు సామాజిక అంశాలుతెలియజేయాలని, సాంస్కృతిక పోటీల్లో భాగస్వాములను చేయాలని కోరారు. తరగతి గదికే పరిమితం చేయకుండా క్రీడా పోటీలకుప్రోత్స హించాలనిసూచించారు. రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి నారాయణపేటకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమాలలో మున్సిపల్‌ఛైర్మన్ గందె అనసూయ, వైస్ ఛైర్మన్‌హరినారాయణ్ భట్టడ్, కౌన్సిలర్ సలీం, మాజీఎంపిపిసదాశివరెడ్డి, మున్సిపల్ కమిషనర్‌సునిత, కాంగ్రెస్ నాయకులుగందె చంద్రకాంత్, డీఈఓకార్యాలయసెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





వాషింగ్ మిషన్‌ను వితరణ చేస్తున్న 1988,89 బ్యాచ్ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల చేయూత

**లింగాల, ఆగష్టు 30 ప్రభాతవార్త:** 1988,99 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు లింగాల మండల కేంద్రంలోని గిరిజన బాలికల మిని గురుకులానికి వాషింగ్ మిషన్‌ను వితరణ చేశారు. 1988,89 పూర్వ విద్యార్థులు మహేష్, హన్మంతు, వెంకటస్వామి, సుజాత కొనుగోలు చేసి పంపిన వాషింగ్ మిషన్‌ను అదే సంవత్సరంలో చదివిన సుధాకర్‌గౌడ్, అశోక్, ఖాజా, ఆంజనేయులు కలిసి మిని గురుకుల ప్రధానోపాధ్యాయురాలైన భాగ్యలక్ష్మికి పాఠశాల ఆవరణలో అందజేశారు. మిని గురుకుల ప్రధానో పాధ్యారాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తూ విద్యాభివృద్ధికి చేయూతనందించడానికి దాతలు ముందుకు రావడం ఆదర్శనీయమని అన్నారు. మగ్దుంపూర్ మాజీ ఉపసర్పంచ్ సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నో అవకాశాలు వస్తున్నాయని విద్యార్థినిలు వాటిని సద్వినియోగం చేసుకుని ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల పరిసరాలలో చీకటిని తొలగించేందుకు నాలుగు ఫ్రెడ్ లైట్లను మిత్రులతో కలిసి అందజేస్తానని హామీ ఇచ్చారు.